# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 157 శుక్రవారం 19-04-2024 పేజీలు : 5



**విలేకరులు కావలెను**

**తొలి అక్షరం తెలుగు దినపత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# 104 సీట్లున్న బీఆర్ఎస్‌ను పడగొట్టేందుకు ప్రయత్నం..!

# 64 సీట్లున్న కాంగ్రెస్‌ను బీజేపీ బతకనిస్తుందా..? : కేసీఆర్

**హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 104 మంది ఎమ్మెల్యేలున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే కూల్చేందుకు బీజేపీ యత్నించింది. 64 మందే ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీని బతకనిస్తుందా..? అని కేసీఆర్ అన్నారు.రాష్ట్రంలో భవిష్యత్ బీఆర్ఎస్‌దే.. రాబోయే ఎన్నికల్లో గెలుపు కూడా మనదే అని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేసీఆర్ తెలిపారు. గట్టిగా పోరాడితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలు బాధపడుతున్నారు. అధికారం ఉందని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తే ఇక్కడంతా బీజేపీ కథ నడుస్తోందని ఓ నాయకుడు తనతో వాపోయాడు.**

20 మంది ఎమ్మెల్యేలను తీసుకొని రావాలా సార్ అని ఓ సీనియర్ కీలక నేత తనను సంప్రదించాడు. ఇప్పుడే వద్దని వారించానని కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్‌లో టీమ్ వర్క్ లేదు.. స్థిరత్వం లేదు. ఇప్పటి వరకు 8 లోక్‌సభ సీట్లలో గెలుస్తామని సర్వేలు చెబుతున్నాయి. మరో మూడు స్థానాల్లో విజయావకాశాలు ఉన్నాయని కేసీఆర్ స్పష్టం చేశారు.లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. రైతు సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం ఉధృతం చేయాలి. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో లక్ష పోస్టుకార్డులు రాయాలి. రైతుల కల్లాల కాడికి వెళ్లి రూ. 500 బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రభుత్వ హామీలను కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేయాలి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. దాన్ని అనుకూలంగా మలుచుకోవాలి అని కేసీఆర్ సూచించారు. బస్సు యాత్రం చేద్దాం.. జనం నుంచి మంచి స్పందన వస్తోందని కేసీఆర్ తెలిపారు. ఈ నెల 22 నుంచి రోడ్డు షోలు నిర్వహిస్తామన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని రెండు, మూడు అసెంబ్లీ ఏరియాల్లో రోడ్‌షోలు ఉంటాయన్నారు. రోజుకు రెండు, మూడు రోడ్‌షోలు ఉంటాయన్నారు. ఉదయం సమయంలో రైతుల వద్దకు వెళ్లాలని నిర్ణయించారు.




సాయంత్రం వేళ రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సెంటర్లలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ పాల్గొని మాట్లాడారు.

రాబోయే రోజుల్లో ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ పాల్గొని మాట్లాడారు.లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి అధినేత కేసీఆర్ సరికొత్త పంథా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఎండిన పంట పొలాలను పరిశీలించడంతో పాటు రోడ్డు షోల్లో పాల్గొనాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఉదయం 11 గంటల వరకు పొలం బాట.. సాయంత్రం నుండి ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గంలో 2-3 చోట్ల రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నట్లు సమాచారం. సిద్దిపేట, వరంగల్‌లో లక్ష మందితో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

# రాసిపెట్టుకోండి జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం

- కేరళలోని వయనాడ్‌లో తెలంగాణ సిఎం రేవంత్ ప్రచారం
- రెండో రోజున రైతులతో మమేకం
- రోడ్ షోలతో ఓట్లు అభ్యర్థన పినయ్ సర్కార్ పై విమర్శల జడివాన

**హైదరాబాద్:** రాసిపెట్టుకోండి జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేరళలోని వాయనాడ్ లో రైతుల సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేరళ ప్రజలు కష్టపడే మనస్తత్వం కలిగిన వారు..తెలివైన వారన్నారు.కేరళ ప్రజల శ్రమ వల్ల దుబాయ్ లాంటి దేశాలు అభివృద్ధి చెందాయని .. కానీ కేరళ అభివృద్ధి కాలేదన్నారు. కేరళ సీఎం పినరయి విజయన్, ఆయన కుటుంబ సభ్యులు అవినీతిలో మునిగిపోయారన్నారు. బంగారం స్మగ్లింగ్ లో సీఎం విజయన్ కుటుంబ సభ్యుల పాత్ర ఉండటం తనకు ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. సీఎం విజయన్ పై ఈడీ,

మిగతా 2లో




# మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ నామినేషన్..



**మేడ్చల్ :** కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు డిపాజిట్ దక్కకుండా చేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఓటర్లను కోరారు. గురువారం ఆయన దశమిని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. %అనంతరం ఈటెల మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ బాటలోనే పయనిస్తున్నారన్నారని విమర్శించారు. ప్రజల నుంచి మోడీకి మంచి స్పందన వస్తున్నదని, అనేక వర్గాల ప్రజలు, సంఘాలు మరొక సారి మోడీని గెలిపించేందుకు మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. ముఖ్యంగా ముస్లిం మహిళలు కూడా మోడీకి పెద్ద ఎత్తున మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. మోడీ వచ్చిన తర్వాతే దేశానికి ప్రపంచ వ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు పెరిగాయన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వీరేందర్ గౌడ్, మహిళా మొర్చా రాష్ట్ర అధ్యక్షులు శిల్పా రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, సామ రంగారెడ్డి, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, భాషా, ఎం.పి.పి.సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం, రైతుల కంటే కాంగ్రెస్‌కు రాజకీయాలే ముఖ్యం

- రాష్ట్రం, రైతుల కంటే కాంగ్రెస్‌కు రాజకీయాలే ముఖ్యం
- కావాలనే మేడిగడ్డను పట్టించుకోవడం లేదు
- రైతులను నిండా ముంచాలని చూస్తున్నారు
- ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కేటీఆర్ ఆగ్రహం



# బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు ఏం చేశారు: మంత్రి పొన్నం



**కరీంనగర్ :** కరీంనగర్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లా అలుగునూరులో కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రానికి బీజేపీ ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులకు పంట బోనస్ తప్పకుండా ఇస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు.ఐదేళ్లలో బీజేపీ, అంతకు ముందు బీఆర్ఎస్ ఎంపీలు ఏమి చేశారు చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. గురువారం ఆయన మార్నింగ్ వాకర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజ్ వాకర్స్ ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాముని ఫోటోతో కాకుండా మోదీ ఫోటో పెట్టి ఓట్లు అడగాలని బీజేపీకి సవాల్ విసిరారు.%ఎలాక్టోరల్ బాండ్ల విషయంలో మోడీ అవినీతిని ప్రోత్సహించే విధంగా మాట్లాడారని తెలిపారు. బాండ్ల రూపంలో లంచం ఇస్తేనే శరత్ చంద్ర రెడ్డికి బెయిల్ వచ్చిందన్నారు. ఫోన్ ట్యాపింగ్ లో విచారణ సాగుతుందన్నారు. కేటీఆర్ ట్యాపింగ్ లో రోజుకో విధంగా మాట్లాదుతున్నారని మండిపడ్డారు. హరీష్ రావు ఏమి మాట్లాడుతున్నారో ఆయనకే తెలియడం లేదని అన్నారు. మేము రాముడుని ఆరాధిస్తాము.. రాజకీయాలు చేయమన్నారు. మోడీ ఫోటోతో ఓట్లు అడగండి రాముని ఫోటోతో కాదని అన్నారు.దతెలంగాణలో మెజారిటీ సీట్లోలో గెలుపు మాదే అని ధీమా వ్యక్తం చేశారు. నిన్న హనుమకొండ జిల్లా పెంచికల్ పేట గ్రామంలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ రూ.1000 కోట్ల నల్లధనాన్ని బాండ్ల రూపంలో సేకరించి రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.

# ఎన్నికల సంఘం జారీ చేసిన నోటీసులపై స్పందించిన కేసీఆర్



**హైదరాబాద్:**ఎన్నికల సంఘం తనకు జారీ చేసిన నోటీసులపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం స్పందించారు. వివరణ ఇచ్చేందుకు తనకు మరో వారం రోజుల గడువు కావాలని కోరారు. ఇటీవల సిరిసిల్ల సభలో కాంగ్రెస్‌పైనా, రేవంత్ రెడ్డిపైనా చేసిన వ్యాఖ్యలకు గాను ఎన్నికల సంఘం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నెల ఐదో తేదీన సిరిసిల్లలో జరిగిన బీఆర్ఎస్ సభలో ఆయన విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలకు గాను గురువారం ఉదయం 11 గంటల లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. దీనిపై కేసీఆర్ వారం రోజుల గడువు కోరారు.

# తెలంగాణకు కేంద్రం పదేళ్లలో రూ.10 లక్షల కోట్లు కేటాయించింది: కిషన్ రెడ్డి

- తనపై ఇప్పటి వరకు ఒక్క అవినీతి మచ్చ లేదన్న కిషన్ రెడ్డి
- తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదన్న కేంద్రమంత్రి



**హైదరాబాద్:** తనపై విమర్శలు చేసిన వారికి ప్రజలు గతంలోనే బుద్ధి చెప్పారన్న కిషన్ రెడ్డి బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రూ.10 లక్షల కోట్లు కేటాయించిందని కేంద్రమంత్రి, ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనపై ఇప్పటి వరకు ఒక్క అవినీతి మచ్చ లేదన్నారు. తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదన్నారు. తాను ఎవరినీ బెదిరించలేదని... ఎవరిపైనా పక్షపాత ధోరణితో వ్యవహరించలేదన్నారు. తనపై కొందరు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తనపై విమర్శలు చేసిన వారికి ప్రజలు గతంలోనే బుద్ధి చెప్పారన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి అభివృద్ధి కోసం పని చేశానని భావిస్తేనే ఓటేయాలన్నారు. తనను మళ్లీ గెలిపించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# రాసిపెట్టుకోండి జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం

ఆదాయపన్ను కేసులున్నా.. ఆయనపై మోదీ చర్యలు తీసుకోవడం లేదన్నారు.ప్రధాని మోదీతో కేరళ సీఎం విజయన్ రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. రాష్ట్రాల ప్రయోజనాలు, నిధుల కోసం కేంద్రంతో పోరాటం చేయాలన్నారు. తెలంగాణ, కర్ణాటక, జారండ్, ఢిల్లీ లాంటి రాష్ట్రాలు కేంద్రంతో నిధుల కోసం పోరాడుతున్నాయన్నారు. కేరళ సీఎం విజయన్ మాత్రం కేంద్రంతో ఎలాంటి పోరాటం చేయడం లేదన్నారు. పైకి సీపీఎం ముఖ్యమంత్రిగా, కమ్యూనిస్టు నాయకుడిగా కనిపిస్తున్న విజయన్ కమ్యూనిస్టు కాదు.. కమ్యూనలిస్టు అన్నారు.మతతత్వ బీజేపీతో కలిసి విజయన్ పని చేస్తున్నారని నిప్పులు చెరిగారు. వాయనాడ్ లో బీజేపీ అభ్యర్థి సురేంద్రన్ కి కేరళ ముఖ్యమంత్రి విజయన్ మద్దతు ఇస్తున్నారని తెలిపారు. సొంత పార్టీ సీపీఎంతో పాటు కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని అన్నారు.ఈడీ, ఆదాయపన్ను కేసులున్ననని రోజులు సీపీఎం పార్టీ కోసం విజయన్ పనిచేయరన్నారు. మణిపూర్ లో వందలాది మంది క్రిస్టియన్లు బీజేపీ గుండాల చేతిలో చనిపోయారని తెలిపారు. ప్రధాని మోదీ, అమిత్ షా మణిపూర్ లో పర్యటించలేదని.. కాని రాహుల్ గాంధీ అక్కడి బాధితులను కలిశారని గుర్తు చేశారు రేవంత్. . దేశంలో రెండు పరివార్ ల మధ్య పోరాటం జరుగుతోందన్నారు. మోడీ పరివార్ లో ఈడీ, ఈవీఎంలు, సీబీఐ, ఇన్కంట్యాక్స్, అదానీ, అంబానీ ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు.ఇండియా పరివార్ లో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ , వాయనాడ్ కుటుంబ సభ్యులున్నారని తెలిపారు. ఇందిరా, రాజీవ్ లు దేశం కోసం ప్రాణత్యాగం చేశారన్నారు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవిని త్యాగం చేశారన్నారు. వాయనాడ్ ప్రజలు రాహుల్ గాంధీ వైపు ఉన్నారని, అయితే తాను ప్రత్యేకంగా ప్రచారం చేయాల్సిన అవసరం లేదన్నారు. రాహుల్ గాంధీ పై వాయనాడ్ ప్రజల అభిమానాన్ని చూద్దామనే తాను తెలంగాణ నుంచి వచ్చా అని తెలిపారు. తెలంగాణ నుంచి పోటీ చేయాలని మేం రాహుల్ గాంధీని కోరామన్నారు. కానీ.. వాయనాడ్ వైపే ఆయన మొగ్గు చూపారన్నారు. గత ఎన్నికల్లో వాయనాడ్ లో 65 శాతం ఓట్లు వచ్చాయి.. ఈ సారి 75 శాతం ఓట్లు రావాలన్నారు. మోడీకి వ్యతిరేకంగా మనం పోరాటం చేస్తున్నామన్నారు. వారణాసి వర్సెస్ వయనాడ్ మధ్య ఇప్పుడు పోరాటం జరుగుతోందన్నారు. వయనాడ్ ప్రజలు ఓటు వేయబోయేది కేవలం ఎంపీ అభ్యర్థికి మాత్రమే కాదు.. దేశానికి కాబోయే ప్రధానికి అన్నారు.

# రాష్ట్రం, రైతుల కంటే కాంగ్రెస్‌కు రాజకీయాలే ముఖ్యం

హైదరాబాద్: ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. లేటెస్ట్‌గా ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రం, రైతుల ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యమనే విషయం తేలిపోయిందన్నారు.మేడిగడ్డ దగ్గర కాఫర్ డాం కట్టి, మరమ్మతులు చేసి, నీళు ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డిమాండ్ చేస్తున్నారని.. ఈ విషయంలో డిపార్ట్ మెంట్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చిన తర్వాత కడతామని ఎల్అండ్‌టీ కంపెనీ కూడా ముందుకు వచ్చిందని తెలిపారు.కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కుత్సితమైన చిల్లర రాజకీయం చేస్తూ, రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతూ, కేసీఆర్‌ను కావాలనే బద్నాం చేస్తోందని కేటీఆర్ అన్నారు. ఒకే ఒక అజెండాతో%‌%% కాఫర్ డ్యామ్ కట్టకుండా రైతులను నిండా ముంచాలని చూస్తోందని దుయ్యబట్టారు. ఇంత నిక్రుష్ట రాజకీయం కేవలం ఎన్నికలలో లాభం కోసమేనా? అని ప్రశ్నించారు.

నిక్రుష్ట రాజకీయం – ఎన్నికల్లో లాభం కోసమేనా

రైతులను నిండా ముంచాలని చూస్తున్నారులోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. లేటెస్ట్‌గా ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రం, రైతుల ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యమనే విషయం తేలిపోయిందన్నారు.

%మేడిగడ్డ దగ్గర కాఫర్ డాం కట్టి, మరమ్మతులు చేసి, నీళ్లు ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డిమాండ్ చేస్తున్నారని.. ఈ విషయంలో డిపార్ట్ మెంట్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చిన తర్వాత కడతామని ఎల్అండ్‌టీ కంపెనీ కూడా ముందుకు వచ్చిందని తెలిపారు.

కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కుత్సితమైన చిల్లర రాజకీయం చేస్తూ, రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతూ, కేసీఆర్‌ను కావాలనే బద్నాం చేస్తోందని కేటీఆర్ అన్నారు. ఒకే ఒక అజెండాతో%‌%% కాఫర్ డ్యామ్ కట్టకుండా రైతులను నిండా ముంచాలని చూస్తోందని దుయ్యబట్టారు. ఇంత నిక్రుష్ట రాజకీయం కేవలం ఎన్నికలలో లాభం కోసమేనా? అని ప్రశ్నించారు.

# సిటీలో పెరిగిన ఎండలు..

# స్విమ్మింగ్ పూల్స్‌కు ఫుల్ డిమాండ్.. గంటకు ఎంతంటే..

హైదరాబాద్: సమ్మర్ వచ్చిందంటే చాలు స్విమ్మింగ్ పూల్ అన్ని సందడిగా కనిపిస్తూ ఉంటాయి. హైదరాబాద్ స్విమ్మింగ్ ఫూల్స్‌లో చిన్న, పెద్ద అనే వయసు తేడా లేకుండా ఈత నేర్చుకోవడానికి ఇంట్రెస్ట్ చూపుతున్నారు నగరవాసులు. దీనితో స్విమ్మింగ్ పూల్స్ అన్నీ ఈతగాళ్లతో కలకలాడుతున్నాయి. ఈత నేర్పించాలని ఉద్దేశంతో తల్లిదండ్రులు పిల్లలను స్విమ్మింగ్ పూల్‌కు తీసుకొస్తారు. సిమ్మింగ్ నేర్చుకోవాలనుకునే వారికి ఎండాకాలం ఓ చక్కని అవకాశం. ముఖ్యంగా వేసవి సెలవుల్లో స్విమ్మింగ్‌పై విద్యార్థులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయి.



%సమ్మర్ వచ్చిందంటే చాలు స్విమ్మింగ్ పూల్ అన్ని సందడిగా కనిపిస్తూ ఉంటాయి. హైదరాబాద్ స్విమ్మింగ్ ఫూల్స్‌లో చిన్న, పెద్ద అనే వయసు తేడా లేకుండా ఈత నేర్చుకోవడానికి ఇంట్రెస్ట్ చూపుతున్నారు నగరవాసులు. దీనితో స్విమ్మింగ్ పూల్స్ అన్నీ ఈతగాళ్లతో కలకలాడుతున్నాయి. ఈత నేర్పించాలని ఉద్దేశంతో తల్లిదండ్రులు పిల్లలను స్విమ్మింగ్ పూల్‌కు తీసుకొస్తారు. సిమ్మింగ్ నేర్చుకోవాలనుకునే వారికి ఎండాకాలం ఓ చక్కని అవకాశం. ముఖ్యంగా వేసవి సెలవుల్లో స్విమ్మింగ్‌పై విద్యార్థులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. దీంతో సిటీలోని స్విమ్మింగ్ పూల్ అన్ని ఉదయం, సాయంత్రం వేళలో ఫుల్ రద్దీగా కనిపిస్తున్నాయి. చిన్న, పెద్ద తేడా లేకుండా స్విమ్మింగ్ పూల్స్‌లో ఈత నేర్చుకుంటున్నారు నగరవాసులు. సిమ్మింగ్ చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు పబ్లిక్. ఈత కొట్టడం వల్ల శరీరానికి మంచి వ్యాయామం, దొరుకుతుంది. బాడీ ఫిట్‌గా, మంచి ఆకృతిలో ఉంటుందని చెబుతున్నారు. దినచర్యలో భాగంగా డైలీ ఒకసారి స్విమ్మింగ్ చేయాలంటున్నారు ఈతగాళ్లు. స్విమ్మింగ్ చేయడం వల్ల కొన్ని జబ్బులకు, మెంటల్ టెన్షన్‌లకు దూరంగా ఉండవచ్చని చెబుతున్నారు నిర్వాహకులు. స్విమ్మింగ్ ఫూల్స్‌లో ఈత నేర్చుకోవడం ఎంతో హ్యాపీగా ఉందంటున్నారు చిన్నారులు.సిటీలో ఎండలు ఎక్కువ కావడంతో ఇప్పుడిప్పుడే స్విమ్మింగ్ పూల్స్‌కు క్యూ కడుతున్నారు నగరవాసులు. మరికొన్ని రోజులు అయితే పిల్లలకి ఎగ్జామ్స్ అయిపోయి వేసవి సెలవులు రావడంతో పిల్లలు భారీగా పెరిగే అవకాశం ఉందంటున్నారు నిర్వాహకులు. గంటకు రూ.200 రూపాయాలు ఫీజు ఉంటుందని.. మంత్లీ కార్డు తీసుకుంటే రూ.3500 నుండి రూ.4000 రూపాయలు ఫీజు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు ఆర్గనైజర్స్. ప్రస్తుతం అయితే డైలీ స్విమ్మింగ్‌కు 100 మంది వరకు వస్తున్నారన్నారు. డైలీ 10% స్విమ్మింగ్ పూల్ వాటర్‌ను చేంజ్ చేస్తున్నామని తెలిపారు. చిన్నపిల్లలకు ఈత నేర్పడానికి స్విమ్మింగ్ పూల్‌లో ప్రత్యేకంగా కోచ్‌లు ఉంటారని చెబుతున్నారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 3 నుండి రాత్రి 8 గంటల వరకు స్విమ్మింగ్ పూల్ అందుబాటులో ఉంచుతున్నామంటున్నారు. కొందరు ఈతను నేర్చుకుందామని స్విమ్మింగ్ పూల్‌కు వెళ్తే మరి కొందరు వేసవి నుండి ఉపశమనం పొందడానికి చిన్న, పెద్ద తేడా లేకుండా స్మిమ్మింగ్ ఫుల్ వైపు చూస్తున్నారు. దీంతో హైదరాబాద్ సిటీ స్విమ్మింగ్ పూల్స్‌కు పెద్ద ఎత్తున డిమాండ్ పెరిగింది.

# లోక్ సభ ఎన్నికలకు సిద్ధమైన దేశం..

# తొలివిడతలో 102 నియోజకవర్గాలకు పోలింగ్..



దేశంలో తొలివిడత పోలింగ్ కోసం ఈసీ ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశం మొత్తం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం వచ్చేసింది. లోక్ సభ ఎన్నికలకు సంబంధించి తొలి విడతలో 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగనుంది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో అసెంబ్లీకి కూడా పోలింగ్ నిర్వహించనున్నారు అధికారులు. ఉదయం గం. 7.00 నుంచి సాయంత్రం గం. 6.00 వరకు పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు ఎన్నికల అధికారులు. తొలి విడత పోలింగ్‌లో 16.63 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.దేశంలో తొలివిడత పోలింగ్ కోసం ఈసీ ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశం మొత్తం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం వచ్చేసింది. లోక్ సభ ఎన్నికలకు సంబంధించి తొలి విడతలో 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగనుంది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో అసెంబ్లీకి కూడా పోలింగ్ నిర్వహించనున్నారు అధికారులు. ఉదయం గం. 7.00 నుంచి సాయంత్రం గం. 6.00 వరకు పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు ఎన్నికల అధికారులు. తొలి విడత పోలింగ్‌లో 16.63 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వారిలో పురుషులు 8.4 కోట్ల మంది కాగా మహిళలు 8.23 కోట్ల మంది ఉన్నారు. తొలి విడతలో 1.87 లక్షల పోలింగ్ స్టేషన్లలో 18 లక్షల పోలింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నారు. తొలిసారి ఓటు హక్కును వినియోగించుకునే ఓటర్లు 35.67 లక్షల మందితో పాటు 20-29 ఏళ్ల వయస్సులో ఉన్న యువ ఓటర్లు 3.51 కోట్ల మందిగా తెలిపారు.తొలి విడతలో 1,625 మంది అభ్యర్థులు తమ రాజకీయ భవిత్యాన్ని పరిక్షించుకోనున్నారు. అందులో 1,491 మంది పురుష అభ్యర్థులు కాగా.. 134 మంది స్త్రీలు ఎన్నికల బరిలో నిలిచారు. ఎన్నికల విధుల్లో 41 హెలీకాప్టర్లు, 84 స్పెషల్ రైళ్లు, 1 లక్ష ఇతర వాహనాలను వినియోగించుకోనున్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో మైక్రో అబ్జర్వర్లు, 50% పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు పూర్తి చేశారు. 127 పరిశీలకులు, 67 పోలీస్ అబ్జర్వర్లు, 167 ఖర్చు పరిశీలకులతో కలిపి మొత్తం 361 మంది అబ్జర్వర్లతో పాటు కొన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక పరిశీలకులను నియమించింది. మొత్తం 4,627 ఫ్లైయింగ్ స్క్వాడ్లు, 5,208 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్, 2,028 వీడియో సర్వైలెన్స్ టీమ్స్, 1,255 వీడియో వ్యూయింగ్ టీమ్స్ ఏర్పాటు చేశారు. మొత్తం 1,374 ఇంటర్-స్టేట్, 162 ఇంటర్నేషనల్ బోర్డర్ చెక్ పోస్టుల ఏర్పాటు చేసి నగదు, డ్రగ్స్, మద్యం తదితర వస్తువుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపారు.85 ఏళ్లు పైబడిన 14.14 లక్షల మంది ఓటర్లతో పాటు 13.89 లక్షల వైకల్యంతో బాధపడుతున్న ఓటర్లకు ఇంటి నుంచే ఓటింగ్ వేసే సదుపాయాన్ని కల్పించే ప్రక్రియను పూర్తి చేసింది ఈసీ. 85 ఏళ్లు దాటినప్పటికీ పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేయాలనుకునేవారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వైకల్యం కల్గిన ఓటర్లకు వీల్ చైర్ సదుపాయం కూడా కల్పించనున్నారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద తాగునీరు, నీడను కల్పించే షెడ్, ర్యాంపులు, వాలంటీర్లు, వీల్ చైర్లు, టాయిలెట్లు, విద్యుత్తు తదితర సదుపాయాలు కల్పించారు ప్రత్యేక అధికారులు. ఇప్పటికే ఓటర్ స్లిప్పులను ప్రతి ఇంటికీ పంపిణీ చేసింది ఎన్నికల సిబ్బంది. ఓటర్ ఐడీ లేనప్పటికీ మరో 12 ఇతర ప్రత్యామ్నాయ ప్రభుత్వ ధృవపత్రాల్లో ఏదో ఒకటి ఉన్నా అనుమతిస్తామని ప్రకటించింది. ఎన్నికల కవరేజి కోసం 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 47,000 మంది మీడియా ప్రతినిధులకు ఈసీ పాసులు మంజూరు చేసింది. ఈ ఎన్నికలకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఈసీ ప్రత్యేక వెబ్‌సైట్ https://elections24.eci.gov.in/లో చూడవచ్చు.

తమిళనాడులో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతుంటాయి. 2021లో అసెంబ్లీ ఎన్నికలు జరగగా రెండున్నర ఏళ్ల తర్వాత ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీకి ఎంపీ సీట్లు అనుకూలంగా కొన్ని సార్లు, ప్రతిపక్షం కూటమికి అనుకూలంగా పలు సందర్భాల్లో తీర్పునిచ్చిన పరిస్థితి ఉంది. ఈసారి ఎప్పుడూ లేనివిధంగా త్రిముఖ పోరు నెలకొంది. అధికార డీఎంకే, ప్రతిపక్ష ఎడిఎంకేతో ధీటుగా బిజెపి బలమైన కూటమిగా బరిలో ఉంది.%తమిళనాడులో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతుంటాయి. 2021లో అసెంబ్లీ ఎన్నికలు జరగగా రెండున్నర ఏళ్ల తర్వాత ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీకి ఎంపీ సీట్లు అనుకూలంగా కొన్ని సార్లు, ప్రతిపక్షం కూటమికి అనుకూలంగా పలు సందర్భాల్లో తీర్పునిచ్చిన పరిస్థితి ఉంది. ఈసారి ఎప్పుడూ లేనివిధంగా త్రిముఖ పోరు నెలకొంది. అధికార డీఎంకే, ప్రతిపక్ష ఎడిఎంకేతో ధీటుగా బిజెపి బలమైన కూటమిగా బరిలో ఉంది. బిజెపి ఈ సారి తమిళనాట అత్యధిక స్థానాలే టార్గెట్‌గా ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా తమిళనాట శతాధిక పార్టీలు ఉన్నాయి. ఒక్కో కూటమిలో పదికి పైగా పార్టీలు ఉండడం ఇక్కడ సర్వసాధారణం. మినిమిమ్ ఐదు పార్టీలు కూడా కలిసి కూటమిగా ఎన్నికల బరిలో తలపడుతుంటాయి. ఎన్నికలన్నాక కూటములు.. కూటమి అన్నాక పార్టీలు ఉండడం సహజం. అనేక సమీకరణాలతో మరిన్ని పార్టీలతో ఒక్కోసారి కలిసి వెళ్ళాక తప్పదు. తమిళనాట ఒక్కసారి కాదు దశాబ్దాలుగా ఇదే జరుగుతోంది. ఇక్కడ పార్టీల పేర్లలో ద్రవిడ అన్న పదం సెంటిమెంట్‌గా చూస్తుంటాం. ఒకప్పుడు ద్రవిడ వాదం బలంగా ఉన్న తమిళనాట రాజకీయ పార్టీలు ఇప్పుడు కూడా తమ అవసరాల కోసం ఆ సెంటిమెంట్‌నే కొనసాగిస్తున్నాయి.దశాబ్దాల పాటు కరుణానిధి నేతృత్వంలో నడిచిన డీఎంకే, జయలలిత లీడ్ చేసిన ఎడిఎంకే, ఆ తర్వాత ఈ ఇద్దరు లేని ఆపార్టీల్లో కూడా పొత్తులు, అందులో అనేక పార్టీలు కూటమితో బరిలోకి దిగిన పరిస్థితి. ఇలాంటి పరిస్థితి ఉన్న తమిళనాడులో గట్టిగా కొట్టాలనేది బిజెపి ఆలోచన. అందుకు ఎన్నికలు సమీపించిన సందర్భంలో ఇప్పటికిప్పుడు అనుకున్న ఆలోచన కాదు. గడిచిన కొన్నేళ్లుగా ప్లాన్ ప్రకారం పార్టీని బలోపేతం చేసుకుంటూ వస్తోంది బిజెపి. ప్రధాని నరేంద్రమోదీ కూడా తమిళనాడు అభివృద్ధి పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఇటీవల పదికి పైగా పర్యటనలు చేసి సుమారు 35 వేల కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. 2019 ఎన్నికల్లో ఎడిఎంకేతో కలిసి పొత్తుతో బరిలో నిలిచిన బిజెపి సక్సెస్ కాలేక పోయింది. 2014లో కన్యాకుమారి ఒక్క స్థానంలో గెలిచింది. అయితే 2019 లో బోణి కూడా కొట్టలేకపోయింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో బిజెపి విజయం సాధించింది. ఆ తర్వాత బిజెపి పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టింది. ఐపీఎస్ అధికారి అన్నామలై వి.ఆర్.ఎస్ తీసుకుని పార్టీలో చేరారు. పార్టీ చీఫ్‌గా అవకాశం ఇచ్చింది అధిష్టానం. ద్రవిడ వాదం బూచిగా చూపించి రాజకీయం చేస్తున్నాయి అంటూ ద్రవిడ వాద పార్టీలపై పోరాటం, హిందూత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ మంచి ఫలితాలను సాధించగలిగింది.

## అమెరికాలో షాపులో చోరీకి పాల్పడి దొరికిపోయిన తెలుగమ్మాయిలు

**ఉన్నత విద్యాభ్యాసం కోసం అమెరికా వెళ్లిన ఇద్దరు తెలుగమ్మాయిలు**

**వారిలో ఒకరిది హైదరాబాద్, మరొకరిది గుంటూరు**

**షాపులో కొన్ని వస్తువులకు డబ్బు చెల్లించకుండానే బయటికి వచ్చే ప్రయత్నం**

**పోలీసులకు సమాచారం అందించిన షాపు సిబ్బంది**

అమెరికా : ఉన్నత విద్యాభ్యాసం కోసం అమెరికా వెళ్లిన ఇద్దరు తెలుగమ్మాయిలు అక్కడ ఓ షాపులో చోరీకి పాల్పడి పట్టుబడ్డారు. వారిలో ఒకమ్మాయి వయసు 20 ఏళ్లు. ఆమె హైదరాబాద్ కు చెందినది కాగా, మరో అమ్మాయి స్వస్థలం గుంటూరు. గుంటూరు అమ్మాయి వయసు 22 ఏళ్లు. వీరు అమెరికాలోని న్యూజెర్సీలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నారు. గత నెల 19న ఇక్కడి హెూబోకెన్ నగరంలో షాప్ రైట్ అనే స్టోర్ కు వెళ్లిన ఈ ఇద్దరు అమ్మాయిలు కొన్ని వస్తువులు తీసుకుని వాటికి డబ్బు చెల్లించకుండానే బయటికి వచ్చే ప్రయత్నం చేశారు. వారు చోరీకి పాల్పడినట్టు గుర్తించిన షాపు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆ ఇద్దరు తెలుగమ్మాయిలను అరెస్ట్ చేశారు. కాగా, తాము ఆ వస్తువుల ఖరీదుకు రెట్టింపు సొమ్ము చెల్లిస్తామని, ఇంకెప్పుడూ ఇలాంటి పనులు చేయబోమని ఆ అమ్మాయిలు పోలీసులను వేడుకున్నారు. అయితే, పోలీసులు అందుకు అంగీకరించలేదు.

నిబంధనలు అందుకు ఒప్పుకోవని, అరెస్ట్ చేసిన వారిని కోర్టులో హాజరుపరచాల్సిందేనని పోలీసులు ఆ అమ్మాయిలకు స్పష్టం చేశారు. అనంతరం, ఆ అమ్మాయిల చేతులకు బేడీలు వేసి తీసుకెళ్లారు.

## సెంట్రల్ యూనివర్శిటీలో టెన్షన్.. విద్యార్థి సంఘాల మధ్య ఘర్షణ

**బ్లేడ్ లతో దాడి.. పలువురికి గాయాలు**

**క్షతగాత్రులను హాస్పిటల్స్ కు తరలింపు**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థుల మధ్య ఘర్షణ వాతావరణం జరిగింది. ప్రాథమిక సమాచారం మేరకు ఏబీవీపీ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో వివాదం చెలరేగింది. మత విద్వేషాలు రెచ్చగొట్టేటట్టు పాటలు పాడుతుంటే అడ్డుకున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుడు ఫైజల్ పై ఏబీవీపీ విద్యార్థులు దాడికి దిగారని ఆరోపణలు వినవస్తున్నాయి.. ఈ సంఘటనకు సంబంధించి ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థుల మధ్య ఘర్షణ చెలరేగగా.. ఇరువర్గాల నాయకులు ఒకరిపై ఒకరు బ్లేడ్ తో భౌతిక దాడులు చేసుకున్నారు. దీంతో పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి.దీనిపై కొందరు విద్యార్థులు పోలీసులకు సమచారం ఇవ్వడంతో హుటాహుటిన యూనివర్సిటీకి చేరుకుని గాయపడిన విద్యార్థులను చందానగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్సకు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థులకు సర్ది చెప్పారు.. కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.. ఇకపై దాడులు చేసుకోబోమని కోరుతూ పోలీసులు హామీ తీసుకున్నారు. ఇక గాయపడిన విద్యార్థుల్లో విద్యార్థినులు కూడా ఉండటం గమనార్హం. సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. ఎవరినీ లోనికి అనుమతించకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఓటుకు నోటు కేసు విచారణ జులైకి వాయిదా

%న్యూ ఢిల్లీ %-% సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణకు వచ్చింది. విచారణ జరిపిన జస్టిస్ ఎంఎం సుందరేశ్, ఎస్వీ ఎన్ భట్టిల ధర్మాసనాన్ని కేసులో తగిన సమాచారం ఇచ్చేందుకు సమయం కావాలని కోరారు తెలంగాణ ప్రభుత్వ తరపు న్యాయవాది. అటు వేసవి సెలవుల తరువాత విచారణ జరపాలని కోరారు చంద్రబాబు తరపు న్యాయవాది సిద్దార్థ లూత్రా అభ్యర్ధించారు..

2015లో జరిగిన వ్యవహారం అని ఏళ్ళ తరబడి కేసు పెండింగ్ లో ఉందని కోర్టుకు తెలిపారు మంగళగిరి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తరపు న్యాయవాది. అన్ని వాదనలు విన్న ధర్మాసనం కేసును జులై 24కి వాయిదా వేసింది.

## మొదటిసారి ఓటు వేసే ఓటర్లకు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ బంపర్ ఆఫర్!

**దేశంలోని యువతను ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక ప్రచార కార్యక్రమం**

**ఈ నేపథ్యంలో 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉన్నవారు ఓటు వేసేందుకు వారి సొంత ప్రాంతాలకు వెళ్లేందుకు విమాన టికెట్లపై 19 శాతం రాయితీ**

**మొబైల్ యాప్, కంపెనీ వెబ్‌సైట్ నుంచి విమాన టికెట్ బుకింగ్**

**ఈ టికెట్లతో ఏప్రిల్ 18 నుంచి జూన్ 1 మధ్య ప్రయాణించే వెసులుబాటు**

ఢిల్లీ: మొదటిసారి ఓటు వేసే ఓటర్లకు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. రాబోయే 18వ లోకసభ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి దేశంలోని యువతను సమీకరించడం కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉన్నవారు ఓటు వేసేందుకు వారి సొంత ప్రాంతాలకు వెళ్లేందుకు ఈ విమానయాన సంస్థ మొదటి సారి తన దేశీయ, అంతర్జాతీయ సర్వీసులలో విమాన టికెట్లపై 19 శాతం రాయితీని అందిస్తోంది. మొబైల్ యాప్, కంపెనీ వెబ్‌సైట్ నుంచి విమాన టికెట్ బుక్ చేసుకోవాలి. ఏప్రిల్ 18 నుంచి జూన్ 1 మధ్య ఓటర్లు సంబంధిత నియోజకవర్గానికి సమీపంలోని విమానాశ్రయానికి ప్రయాణించడం కోసం విమాన టికెట్ బుక్ చేసుకోవచ్చని పేర్కొంది. ఈ ఆఫర్ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లైట్, ఎక్స్‌ప్రెస్ వాల్యూ, ఎక్స్‌ప్రెస్ ఫ్లెక్స్, ఎక్స్‌ప్రెస్ బిజ్ విభాగాలకు వర్తిస్తుందని విమానయాన సంస్థ స్పష్టం చేసింది. అలాగే ఆఫర్ పొందడం కోసం ఐడీతో పాటు ఇతర సంబంధిత ధ్రువపత్రాలు చూపించాల్సి ఉంటుందని పేర్కొంది.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు

ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

### ఎన్నాళ్ళు బలవంతపు మళ్లింపు

### -అధికారి ఆపితేనే బస్టాండ్ లోకి బస్ అపకపోతే ఆగుడే లే




**తొలి అక్షరం /దంతాలపల్లి,ఏప్రిల్18:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలో గల గవర్నమెంట్ బస్టాండ్ ప్యాసింజర్ లేక వెలవెలబోతున్న దృశ్యం.బస్సులను బస్టాండ్ లోకి మళ్లించడానికి డిపో మేనేజ్మెంట్ వారు ఒక అధికారిని నియమించి వచ్చి పోయే బస్సులను బలవంతంగా బస్టాండ్ లోకి మళ్లిస్తున్న కొందరు డ్రైవర్లు మాత్రం ఆ అధికారి చూడకుండా ఉంటే అంతే సంగతి బస్టాండ్ లోనికి పోకుండా వెళ్ళిపోతూనే ఉన్నారు.ఇంకెన్నాళ్లు ఈ బలవంతపు మళ్లింపులు ఈ బస్టాండు అభివృద్ధిలోకి వచ్చేదెప్పుడు,బస్టాండు ప్యాసింజర్ తో కలకల లాడేది ఎప్పుడు అని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

## నాగిరెడ్డి కనకారెడ్డి పార్థివదేహానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఏప్రిల్18:** బీఆర్ఎస్ దంతాలపల్లి మండల నాయకులు నాగిరెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి నాగిరెడ్డి కనకా రెడ్డి పార్థివదేహానికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఆయనతో పాటు నివాళులర్పించిన వారిలో జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి,ఎంపీపీ ఒలాద్రి ఉమా,బారాస మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు,రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి,బారాస సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్లా రామకృష్ణ,బారాస మండల నాయకులు,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు తదితరులు ఉన్నారు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జి.హుస్సేన్ నాయక్



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఏప్రిల్18:** దంతాలపల్లి మండల కేంద్రంలో కన్నెబోయిన మహేష్ యాదవ్ తండ్రి కన్నబోయిన కృష్ణమూర్తి వడదెబ్బతో మరణించగా ఆ కుటుంబాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్,డోర్నకల్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి,దంతాలపల్లి మండల అధ్యక్షులు సందెల శ్రీనివాస్, నాయిని ధర్మారెడ్డి,సరెడ్డి రాణి రెడ్డి,ఎల్లు దిలీప్ రెడ్డి,అల్లం సాయికుమార్,చిన్నాల ప్రవీణ్ మల్పరాజు ఉమేష్,వర్రే ఉమేష్ యాదవ్,గుగులోతు రాంబాబు,మదన్ నాయక్,కొరిపెల్లి ఉదయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పుట్టినరోజు వేడుకలకి హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/చెన్నారావుపేట, ఏప్రిల్18:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని బోడ మాణిక్యం తండా కు చెందిన బోడ వీరన్న సునీత దంపతుల కుమార్తె సన్విత జన్మదిన వేడుకకు ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారి నీ ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్,కుండే కుమారస్వామి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్,నాన్ను తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### -బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు





**తొలి అక్షరం/ రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్18:** దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి 60కుటుంబాలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన కమల్లం పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చుక్క రమేష్,సిహెచ్ రాజేందర్,ఎండి సర్వర్ వెండి సక్కుబాయి ల ఆధ్వర్యంలో 60 కుటుంబాలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

# మృత్యువు అంచుల్లో పొంచివున్న పెను ప్రమాదం

**తొలి అక్షరం/మరిపెడ,ఏప్రిల్18:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో గ్రామ శివారులో ఉన్న కొత్తగా నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనం వెనకాల ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ దగ్గర నుండి వెళ్లినటువంటి లైను లో మొదట రెండు స్తంభాలు వేయవలసిన దూరంలో ఒకటే స్తంభం వేయడం వలన కరెంటు తీగలు కొంత కాలానికి లూస్ అయ్యి కిందికి వేలాడడం జరిగింది.అయితే ఈ సమస్యను పరిష్కరించాలని గత కొంతకాలంగా అంటే దాదాపుగా సంవత్సరం క్రింద విద్యుత్ శాఖ వారికి అక్కడ ఉన్నటువంటి రైతులు తమ సమస్యను పరిష్కరించాలని ఒక లెటర్ రాయడం జరిగింది.పలుమార్లు గ్రామానికి సంబంధించిన లైన్మెన్ ని ఈ సమస్యపై సంప్రదించడం జరిగింది.అయినా కూడా విద్యుత్ శాఖ డిపార్ట్మెంట్ వారు గానీ గ్రామానికి సంబంధించినటువంటి లైన్మెన్ గానీ ఎవరు పట్టించుకోవడం లేదని ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి రైతులు వాపోతున్నారు. గ్రామానికి దగ్గరగా ఉండడం వలన అటుగా వెళ్లే మనుషులు గాని మూగజీవాలు గాని విద్యుత్ తీగలు తగిలి మరణించే అవకాశం ఉంది.అయినా సరే పలుమార్లు అధికారులకు చెప్పిన నిమ్మకు నీరు ఎత్తినట్టే ఉంటున్నాని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లూజ్ పోల్స్ వేయాలి అని పలుమార్లు విజ్ఞప్తి చేసిన సమస్యను దాటవేస్తున్నారు.అక్కడ జరగకూడనిది ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత విద్యుత్ శాఖ వారే వహించవలసి ఉంటుంది అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే త్వరలోనే విద్యుత్ శాఖ ఆఫీస్ ముందు ధర్నాకు దిగుతామని గ్రామప్రజలు హెచ్చరించారు.



-గత సంవత్సర కాలంగా పరిష్కారం కాని సమస్య

-లైన్మెన్ కు ఎన్నిసార్లు చెప్పినా ఉపయోగం లేదు

-పలుమార్లు చెప్పిన పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

-ఊరికి సమీపంలో ఉండడం వలన భయాందోళనలో ప్రజలు

-అటుగా వెళ్లిన మూగజీవాలు చనిపోయే ప్రమాదం ఉంది

-పట్టుకుంటే చేతికి అందే అంత కింద ఉన్న కరెంటు తీగలు

# కార్యకర్తల ఇష్టం మేరకే కాంగ్రెస్ పార్టీలో చేరిక

### -కాంగ్రెస్ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందిస్తాను

### -వార్డ్ కౌన్సిలర్ ప్రగతి శ్రీ పాల్ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్18:** కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరడానికి ప్రజల అభీష్టం మేరకే బీఆర్ఎస్ పార్టీని వీడి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరినట్లు మరిపెడ మున్సిపాలిటీ 9వ వార్డ్ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి వారి స్వగృహంలో విలేఖరుల సమావేశంలో తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని నాకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే బాధ్యతలను నెరవేరుస్తూ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చేరే విధంగా పని చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అలవాల ఉపేందర్,దేవరశెట్టి లక్ష్మీనారాయణ,వెంకన్న,కారం పూరి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోరిక బలరాం నాయక్ కు ఘనంగా సన్మానం

-పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి

-ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి ప్రచారం చేయాలి



**తొలి అక్షరం/బయ్యారం,ఏప్రిల్18:** మహబూబా జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన కార్యక్రమంలోని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ గెలుపుకై గార్ల,బయ్యారం మండలాల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మరియు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ మే 13న జరగబోయే ఎంపీ ఎలక్షన్లో శ్రీ పోరిక బలరాం నాయక్ తను గెలుపు కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తన భుజస్కంధాలపై వేసుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్,బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసలయ్య,మూల మధుకర్ రెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి,నాయిని శ్రీనివాస్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్,చాగర్ల మూడి భాస్కర్ రావు,బోడ గణేష్,చల్ల సురేష్,తాటిపాముల రవి,చాపల శ్రీను, భూతం వెంకన్న,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

-క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

-క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**తొలి అక్షరం/గణపురం,ఏప్రిల్18:** గణపురం క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం మండలంలోని సీతారాంపురం గ్రామ పరిధిలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూపాలపల్లి,ములుగు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను అయినా ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెరుగుతుందని అన్నారు.క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ప్రతి ఒక్కరిలో అంతర్లీనంగా దాగి ఉండే ప్రతిభ గుర్తించి ప్రోత్సహించాలన్నారు.అలాంటప్పుడే వారు క్రీడల్లో రాణించగలుగుతారని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అన్నారు.క్రీడ పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వ్యక్తుల మధ్య అనుబంధాన్ని పెంచుతాయన్నారు.క్రిడల్లో రాణించే వారిని ప్రోత్సహిస్తే మంచి క్రీడాకారులుగా ఎదిగి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వర రావు,మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్,పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్,ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ స్వామి ముదిరాజ్,మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్,కొలి పాక నర్సింగరావు, మండల సీనియర్ నాయకులు మార్నేని ఉపేందర్ రావు, మారపెల్లి బుజ్జన్న,గూడ దేవేందర్ రెడ్డి, మామిడి పులేందర్,సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్,గ్రామ కమిటీ అధ్యక్షులు పీట్ల రంజిత్, పాశం సర్వేశం,మాజీ ఎంపిటిసి మామిడి సారయ్య, బొల్లెద్ల ప్రభాకర్ రెడ్డి,దోమల రాజయ్య, కొడారి రవి, ముదిరాజ్ మహాసభ మండల యూత్ అధ్యక్షులు పెంద్యాల వెంకటేష్ ముదిరాజ్, ఎస్టీ సెల్ మండల కార్యదర్శి మేకల పూర్ణచందర్, సయ్యద్ జాఫర్, కాసర్ల రాజు,మద్దెల రాజబాబు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## కూటమీ అభ్యర్థి ఎంజీఆర్ కు మద్దతు తెలిపిన మధు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,ఏప్రిల్18:** పాతపట్నం మండలం ఆర్ఎల్ పురం గ్రామంలో టీడీపీ నాయకులు,ప్రస్తుత సర్పంచ్ ప్రతినిధి అంపోలు మధు, బూడిద వీరభద్రయ్య(వైస్ సర్పంచ్) ఆయనతో పాటు జనసేన నాయకులు బర్రి ఉమా,జనసైనికులు గ్రామ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం జనసేన బిజెపి మామిడి గోవిందరావు కి మర్యాదపూర్వకంగా కలిశారు .అనంతరం సర్పంచ్ ప్రతినిధి మధు వారి మద్దతూ కూటమి అభ్యర్థి ఎంజీఆర్ కే ఉంటుంది అని తెలిపారు.

# నేడు కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### -మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్18:** నర్సింహులపేట మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గురువారం.జినుకల రమేష్ మాట్లాడుతూ..రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మానుకోట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీచేస్తున్న అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించడానికి నేడు జరగబోయే భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు లింగారెడ్డి,సోమిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేరి రామకృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి ఏరా నాగి రమేష్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ రఫీ, అలువాల శ్రీనివాస్,జైపాల్ రెడ్డి,వెన్నం రవీందర్ రెడ్డి, మంచినీళ్ల రవీందర్ రెడ్డి,వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ,ఉప్పలయ్య, మహబూబ్ ఖాన్,చల్ల మధుకర్ రెడ్డి,మల్లయ్య,చిర్ర సతీష్ గౌడ్,పొన్నం శ్రీకాంత్,కొండ్రెడ్డి కరుణాకర్ రెడ్డి, యాదగిరి,రాజేందర్ నాయక్,యాకయ్య పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర




**తొలి అక్షరం/గణపురం,ఏప్రిల్18:** గణపురం మండల కేంద్రానికి చెందిన గణప సముద్రం డైరెక్టర్ పెండ్యాల శంకర్ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గర్వ సత్యనారాయణ రావు వారి నివాసానికి తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముక్కెర సాయిలు గౌడ్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. తదునంతరం మండల కేంద్రానికి చెందిన నాయకపు స్వామి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్,మండల కోఆప్షన్ సభ్యులు చోటే మియా,పోషల మహేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**-బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు**

**-ఎంపీ అభ్యర్థి నీలం మధు ని భారీ మెజారిటీతో గెలిపించాలి**

**-కాట శ్రీనివాస్ గౌడ్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్18:** మెదక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పాటి ఎక్స్-రోడ్ ఎస్వీఆర్ గార్డెన్ లో నిర్వహించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,మాజీ శాసనసభ్యుడు మైనంపల్లి హనుమంతరావు,ఎంపీ అభ్యర్థి నీలం మధు పటాన్ చెరు అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి శ్యామ్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన విధంగానే జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అందరూ కూడా పనిచేసి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోచారం సర్పంచ్ జగన్,బొల్లారం కౌన్సిలర్ సునీత మహేందర్,ముత్తంగి గ్రామ గౌతం, వెలిమెల గ్రామ సత్యనారాయణ వారి బృందాలతో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# దబ్బేటి బుచ్చి రాములు మృతి ఐఎఫ్టియు కి తీరనిలోటు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్18:** మహబూబాద్ జిల్లా గార్ల మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందినసిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు,మాజీ వార్డు సభ్యులు,ఐఎఫ్టియు అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కామ్రేడ్ దబ్బేటి బుచ్చి రాములు మరణం ఆటో కార్మికులకు తీరనిలోటని సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జీ.సక్రు అన్నారు.గురువారం గార్ల మండలం సత్యనారాయణపురం లో జరిగిన బుచ్చి రాములు సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు... కామ్రేడ్ బుచ్చి రాములు ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం, ప్రజా ప్రతినిధిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన అనేక పోరాటాలలో చురుకైన కార్యకర్తగా పనిచేశాడని ఆయన అన్నారు. సంతాప సభకు ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.సిపిఐ (ఐఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ నాయకులు పాలెపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈడిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు,పాలెపు నాగేశ్వరరావు,సుధాకర్ శ్రీను,కొమరయ్య, మల్లికాంబ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరోధకులలకు బుద్ధి చెప్పండి

**-నియోజకవర్గం ప్రజలారా ఒక్క ఛాన్స్ ఇవ్వండి**

**-అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా**

**-స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్18:** అభివృద్ధి నిరోధకలకు ప్రజలే బుద్ధి చెప్పాలని స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ అన్నారు.గురువారం సరుబుజ్జిలి మండలంలోని మతలబుపేట గోనెపాడు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని గాంధీ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి కంటే విధ్వంసమే ఎక్కువగా జరిగిందని అన్నారు. మండలంలో ఎక్కడ చూసినా శిలాఫలకాలే కనిపిస్తున్నాయి కానీ అభివృద్ధి మౌలిక సదుపాయాలకు నోచుకోకుండా గ్రామాలు దూరంగా ఉన్నాయని అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఈ ఐదేళ్ల కాలంలో శిలాఫలకాలే తప్ప అభివృద్ధి పనులు ఎక్కడా కానరాలేదని అన్నారు. గ్రామాల రహదారులకు శిలాఫలకాలు వేయడమే గాని నేటి వరకు పూర్తి చేయలేదని ఇదేనా వారి అభివృద్ధి అని ప్రశ్నించారు. వైయస్సార్ టిడిపి పార్టీలు పేరుకే వేరని తెర వెనక ఒక్కటేనని విమర్శించారు. వేదికలెక్కి ఉపన్యాసాలిచ్చే మామా అల్లుళ్లకు ప్రజల సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా విజ్ఞులైన విద్యావంతులైన ఓటర్లు వారి అసమర్ధ చేతకాని పాలనను గ్రహించి రానున్న ఎన్నికల్లో ఓటు అనే వజ్రాయుధంతో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలోబగాది ఈశ్వర్ కూన వాసు కూనపల కృష్ణ వి శ్యామలరావు వి అప్పన్న ఎస్ రమణయ్య పి ఆనందరావు తిలక్ రాంబాబు అన్నాజీ కృష్ణ రాజశేఖర్ శ్రవణ్ మోహన్, కార్యకర్తలు అభిమానులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఏప్రిల్18:** తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన పల్ల శంకర్ ఇటీవల మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా జాతీయ మానవ హక్కుల న్యాయ సేవ సంఘం డివిజన్ ఆధ్వర్యంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్ అనుచర సభ్యులచే మృతుని నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నేడు జరిగే దశదినకర్మకు వారి కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు పల్లెర్ల రమేష్,డివిజన్ జాయింట్ సెక్రటరీ ఎం.శ్రీకాంత్,పల్ల ప్రకాష్, ఎండి అక్బర్,పల్ల నాగరాజు,పల్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల రుణమాఫీ ఏమాయె?

**రైతులను నమ్మించి మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**ఓట్ల కోసం గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ లీడర్లకు బుద్ధి చెప్పాలి**

**మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు**




సిద్దిపేట: 'ఎన్నికల్లో రైతులు, ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. వద్దురో.. ఈ కాంగ్రెస్ పాలన అని ప్రజలు మొత్తుకుంటున్నారు' అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. డిసెంబర్ 9నే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీ ఏమైందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట జిల్లా బెజ్జంకిలో పార్టీ అభ్యర్థి బీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి భారీ రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నది. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి, ఆ ఊసే ఎత్తడం లేదు. రూ.2 లక్షల రుణమాఫీ ఏమైంది? మహిళలకు ఇస్తామన్న రూ.2,500 ఏమయ్యాయి? ప్రభుత్వంపై రైతులకు నమ్మకం లేక బయట రూ.1,800కే ధాన్యం అమ్ముకుంటున్నారు.

పంట చేతికి వచ్చినా ఇంతవరకు రైతు బంధు వేయని కాంగ్రెస్ ప్రభుత్వంకు రైతులు తగిన గుణపాఠం చెప్పాలి. రెండు నెలల్లో లక్ష లగ్గాలు జరిగాయి. వీరికి రేవంత్‌రెడ్డి లక్ష తులాల బంగారం బాకీ ఉన్నాడు. ఆరు గ్యారంటీలే గడ్డపారలై రేవంత్‌కు పోటు పొడవాలి. నాలుగు నెలలైన హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌కు మళ్లీ ఓటేసి మోసపోదామా?' అని ప్రశ్నించారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఓట్ల కోసం వస్తే కాంగ్రెస్ లీడర్లకు బుద్ధి చెప్పడానికి మహిళలు చీపుర్లు, చాటలతో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఆడపిల్లల పెండ్లి తులం బంగారం ఇస్తానని మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని హరీశ్‌రావు విమర్శించారు. బెజ్జంకి అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే, వాటిని ఈ ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. బీజేపీ పదేండ్ల పాలనలో ప్రజలకు ఒక్క మేలైనా చేసిందా? అని ప్రశ్నించారు. చెప్పుకోవటానికి ఏమీలేక క్యాలెండర్లు, అక్షింతలు పంచుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రశ్నించే గొంతులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 'బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ కరీంనగర్‌కు రైలు తీసుకొచ్చారు. కోట్ల నిధులు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారు. కాంగ్రెస్ నేతలు నేలకు దిగిరావాలంటే కరీంనగర్ పార్లమెంట్ నుంచి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి' అని కోరారు. వినోద్‌కుమార్ మాట్లాడుతూ తాను ఎంపీగా ఉన్న సమయంలో రూ.కోట్ల నిధులు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశానని తెలిపారు. ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే గొంతుకగా తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# శరపంజరం సినిమాను ఆదరించండి

### హీరో గట్టు నవీన్ కుమార్



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఏప్రిల్18:** ఆంధ్ర నటులను ఆశీర్వదించి ఎంతో ఉన్నతమైన స్థానంలో నిలిపిన తెలంగాణ ప్రజలు సినీ వినిలాకాశంలో ఇప్పుడిప్పుడే అక్షరాలు దిద్దుకొని మీ ముంగిటికి వస్తున్న మిమిక్రీ ఆర్టిస్టు తెలంగాణ కళాకారుడు లఘు చిత్రాల నటుడు గట్టు నవీన్ కుమార్ నటించిన శరపంజరం సినిమా ఈనెల 19న థియేటర్లలోకి వస్తున్న సందర్భంగా మీ తెలంగాణ కళాకారుడిని ఆశీర్వదించి సినిమాను విజయవంతం చేయాలని గట్టు నవీన్ కోరారు.సినిమా నేపథ్యంమానవ సంబంధాలు పల్లె ప్రకృతి అందాలు ప్రేమానుబంధాలతో హృదయాన్ని ఆకట్టుకునే సన్నివేశాలతో అహ్లాదపరిచే గేయాలతో ఈ ప్రాంత వాతావరణం లోనే షూటింగ్ పూర్తి చేసుకొని ముస్తాబయి మీ ముందుకు వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు సినిమాను తిలకించి తెలుగు సినీ చిత్ర రంగంలో నిలదొక్కుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గట్టు నవీన్ కుమార్,మెరుగు మల్లేశం,అలువాల సోమయ్య,భాస్కరాచారి తదితర నటీనటులు పాల్గొన్నారు.


## రామావత్ కస్నా భౌతిక యానికి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్18:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని బాలాజీ నగర్ తండా గ్రామపంచాయతీ శివారు రమణ తండా కు చెందిన కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ కస్నా 75 సంవత్సరాలు గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఆయన స్వగ్రామంలో మృతి చెందారు.మృతుని సతీమణి రామావత్ కైక రెండు పర్యాయాలు వెదుళ్ల చెరువు గ్రామపంచాయతీ సర్పంచ్ సర్పంచిగా పనిచేసే సమయంలో సతీమణికి చేదోడు వాదాడుగా అండగా ఉంటూ ఉమ్మడి గ్రామపంచాయతీగా ఉన్న వెదుళ్ల చెరువు గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు.మృతునికి ముగ్గురు కుమారులు కుమార్తె కలదు కస్నా మృతి వార్త తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు వెదుళ్ల చెరువు సర్పంచ్ బైరి మౌనిక మహేష్ గుగులోత్ వీరన్న నాయి బ్రాహ్మణ మండల కమిటీ అధ్యక్షులు ఆలేటి రాములు సిపిఎంఎల్ మాస్ లైన్ నాయకులు పులిగుజ్జు వెంకటస్వామి యడ్లపల్లి నవీన్ రిటైర్డ్ విఆర్ఓ కమతం బాబు కస్నా భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధర్యం కల్పించారు.

## బాధిత కుటుంభాన్ని ఆదుకుంటాం

### -ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



**తొలి అక్షరం/పాపన్నపేట,ఏప్రిల్18:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాదిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వెల్లడించారు.

పాపన్నపేట మండలంలోని గాంధారిపల్లి గ్రామానికి చెందిన రంగమొల్ల సంజీవరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే.ఈ విషయమై ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ గురువారం గాంధారి పల్లి గ్రామంలో బాధిత కుటుంభాన్ని పరామర్శించారు.సంజీవ రెడ్డి కుటుంభాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన భరోసానిచ్చారు. అనంతరం మండల కేంద్రమైన పాపన్నపేట ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్త వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పుల్లన్న ప్రశాంత్ రెడ్డి,పబ్బుతి ప్రభాకర్ రెడ్డి,గోవింద నాయక్ తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## పారిశ్రామిక వేత్తలతో ప్రత్యేక సమావేశం



**తొలి అక్షరం/రాష్టఆ బ్యూరో(సాంబ),ఏప్రిల్18:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలో గల హెట్రో యూనిట్ వన్ లో సంగారెడ్డి జిల్లా ఎస్పీ సిహెచ్ రూపేష్ కుమార్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....పరిశ్రమలలో తరచు ప్రమాదాలు జరగడం కార్మికుల ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. పరిశ్రమలలో తయారు చేస్తున్న ఉత్పత్తుల వివరాలు బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటే వాటిని నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు.పారిశ్రామికవేత్తలు పోలీస్ అధికారులకు సహకరించాలని కార్మికుల పట్ల తీసుకోవలసిన నియమాలు అనగా సేఫ్టీ పాటించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరీక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సంజీవరావు,సిఐ లు జిన్నారం సుధీర్ కుమార్,బొల్లారం గంగాధర్,శ్రావణ్ కుమార్,నియోజకవర్ పరిధిలోని ఎస్సై లు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## టిడిపి నుండి వైఎస్ఆర్ పార్టీ లో చేరికలు

### -స్పీకర్ తమ్మినేని సమక్షంలో వైఎస్ఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్18:** టిడిపి నుండి వైఎస్ఆర్ పార్టీ లోకి చేరికలు కూన నాగు ఆధ్వర్యంలో స్పీకర్ తమ్మినేని సీతారాం సమక్షంలో వైఎస్ఆర్ పార్టీ కండువా కప్పి వైయస్సార్ పార్టీ లోనికి ఆహ్వానం పలికారు.గురువారం ఆమదాలవలస మండలం చిట్టేవలస గ్రామానికి చెందిన

సుమారు 15 కుటుంబాలు వైఎస్ఆర్ పార్టీలో చేరారు. స్పీకర్ తమ్మినేని సీతారాం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి,నాగ్,ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్ మూర్తి, జడ్పిటిసి బెండి గోవిందరావు,పిఎస్సిఎస్ అధ్యక్షులు గురుగుపల్లి శ్రీనివాసరావు, తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్ మూసివేతకు అదానీ, మోడీ కుట్ర

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని కోక్ ఓవెన్ విభాగం నడవడానికి ఒక్కరోజుకు కావాల్సిన కోకింగ్ కోల్ కూడా లేకుండా ఖాళీ అయ్యింది. 40 సంవత్సరాల క్రితం స్టీల్ ప్లాంట్ ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు ఇటువంటి పరిస్థితి ఎన్నడూ లేదు. దీనికి నిరసగా ఏప్రిల్ 21న జరిగే "విశాఖ స్టీల్ గర్జన"లో కార్మికులందరూ పాల్గొనాలని, ప్రజలు మద్దతునివ్వాలని సిఐటియు కోరుతున్నది. స్టీల్‌ప్లాంట్‌లో మొట్టమొదటి విభాగం కోక్‌ఓవెన్. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కోక్ ఓవెన్ లైఫ్‌లైన్ లాంటిది. కోక్‌ఓవెన్ విభాగం తర్వాతే మిగిలిన సింటర్ ప్లాంట్, బ్లాస్ట్ ఫర్నేస్ విభాగాలు ఉంటాయి. కోక్ ఓవెన్ నడవకపోతే విశాఖ స్టీల్‌ప్లాంట్ అంతా స్థంభించిపోతుంది. కోక్ ఓవెన్‌లో రోజుకు కనీసం 320 పుషింగ్‌లు తీయాలి. 320 పుషింగ్‌లు తీయడానికి కావాల్సిన ముడిసరుకు ఉండాలి. కోక్ ఓవెన్ నడవకపోతే బ్యాటరీలు దెబ్బతింటాయి. బ్యాటరీలు దెబ్బ తింటే రిపేర్లు చేయడానికి కనీసం 60 రోజులు పడుతుంది. ప్రస్తుతం ఉన్న ఐదు బ్యాటరీలు సక్రమంగా నడిస్తేనే విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి సవ్యంగా సాగుతుంది. ఎన్నికల సమయాన్ని అదునుగా తీసుకుని విశాఖస్టీల్ ప్లాంట్‌ను ఎలాగైనా నడవకుండా చేయడానికి అదానీ, మోడీలు కుట్ర పన్నారు.

గంగవరం పోర్టు యార్డులో 30 వేల టన్నుల కోకింగ్ కోల్ నిల్వ వున్నది. ఆస్ట్రేలియా నుండి వచ్చిన 1.5 లక్షల టన్నులు కోకింగ్ కోల్ గంగవరం పోర్టు బయట ఉంది. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్‌లో మాత్రం నేడు ఒక్క టన్ను కూడా లేదు. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? గంగవరం యాజమాన్యం కావాలని గంగవరం కార్మికులతో వివాదం సృష్టించింది. గంగవరం పోర్టు ఏర్పడిన గత 16 సంవత్సరాల నుండి కార్మికులు 8 గంటలు పనిచేస్తున్నారు. కానీ కార్మికులకు కొత్త కాంట్రాక్టర్లను పెట్టి రోజుకు 12 గంటలు పని చేయించాలని యాజమాన్యం సిద్ధం చేస్తున్నది. ఇప్పటికే రైల్వే, వెయింగ్ సెక్షన్లలో అమలు చేశారు. దీనివల్ల ఇప్పుడు గంగవరం పోర్టులో పని చేసే కార్మికుల్లో మూడో వంతు మందికి ఉద్యోగాలు పోతాయి. కొత్త కాంట్రాక్టర్లు ఎవరిని వుంచుతారో, ఎవర్ని తొలగిస్తారో తెలియదు. యాజమాన్యం పోర్టులోని స్టాక్ యార్డులో పని చేసే 200 మంది ఆపరేటర్లకు నెలకు రూ. 15 వేలు మాత్రమే చెల్లిస్తున్నది. కానీ తమ అనుయాయులకు బెర్త్‌ల వద్ద ఒకే పని చేస్తున్న ఆపరేటర్లకు నెలకు లక్ష రూపాయలు పైగా చెల్లిస్తున్నది. స్థానికులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నది. సమాన పనికి సమాన వేతనం చెల్లించమని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. గంగవరం పోర్టు కార్మికుల సమస్యలను యాజమాన్యం ఐదు నిమిషాల్లో పరిష్కారం చేయగలరు. కానీ కావాలనే యాజమాన్యం కనీస చర్చలు కూడా జరపలేదు. కార్మికులు సమ్మె చేస్తున్నందువల్ల స్టీల్‌ప్లాంట్‌కు కోకింగ్ కోల్ సరఫరా చేయలేక పోతున్నామని నాటకాలాడుతున్నారు. ఇది పచ్చి మోసం. ఆంధ్ర రాష్ట్రంలోని పరిశ్రమలకు మణిహారంగా ఉన్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌కు అప్పగించాలనే కుట్రలో భాగమే. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నూటికి నూరు శాతం అమ్మాలని 40 మాసాల క్రితం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయినా ఒక్క శాతం కూడా వాటాలు అమ్మకుండా స్టీల్‌ప్లాంట్ పోరాట కమిటి అడ్డుపడింది. అందుకని కొత్త ఎత్తుగడతో స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బ కొట్టడానికి కేంద్ర ప్రభుత్వం, అదానీ, మోడీ కలసి ఎన్నికల సమయాన్ని ఎంచుకున్నారు. ఈ సమయంలో నాయకులంతా ఎన్నికల్లో బిజీగా ఉంటారు. అదే సమయంలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోకుండా అదానీ ఆపుతున్నారు. ఇంత వరకు ఈ తీవ్రమైన సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు జోక్యం చేసుకోలేదు? విశాఖ స్టీల్‌లో బయోమెట్రిక్ పద్ధతిని అమలు చేయాలని గత నెల రోజుల నుండి ప్రతిరోజూ ఢిల్లీ నుంచి స్టీల్ శాఖ కింది స్థాయి అధికారుల వరకు డాష్ బోర్డులో ఒత్తిడి చేశారు. కానీ ఎంతో ముఖ్యమైన ముడిసరుకు సమస్యను ఎందుకు పట్టించుకోలేదు? కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా మోడీకి అతి సన్నిహితంగా ఉండే అదానీతో మాట్లాడి గంగవరం పోర్టు కార్మిక సమస్యను పరిష్కరించవచ్చు.



విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఇనుప ఖనిజం, కోకింగ్ కోల్, కోల్, సున్నపు రాయితో సహా వివిధ ఖనిజాలను కనీసం నెల రోజుల ముందే స్టాక్ ఉంటుంది. స్టాక్ యార్డులు ఆ విధంగా డిజైన్ చేయబడ్డాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ మూడు నెలల ముందే డబ్బులు చెల్లించి కోకింగ్ కోల్ దిగుమతి చేసుకుంటారు. ఆస్ట్రేలియాలోని కంపెనీలకు ముందే డబ్బులు చెల్లించి 40 రోజుల షిప్ ప్రయాణంతో గంగవరం పోర్టుకు 5 రోజుల క్రితమే కోకింగ్ కోల్ వచ్చింది. స్టీల్‌ప్లాంట్ గంగవరం పోర్టు వద్ద గోడ మాత్రమే అడ్డం. అయినా గోడ ఇవతల ఉన్న స్టీల్‌ప్లాంట్‌కు రాకుండా అదానీ కంపెనీ అడ్డుపడుతున్నది. కావాలనే గంగవరం పోర్టులో సమస్య సృష్టించి కార్మికులను రోడ్డు పైకి నెట్టింది. కార్మికులు సమ్మెలో ఉన్నందు వల్ల కోకింగ్ కోల్ సరఫరా చేయలేకపోతున్నామని గంగవరం పోర్టు యాజమాన్యం జిల్లా అధికారుల వద్ద అబద్దాలు ఆడుతున్నారు.

దేశంలోనే భారీ పరిశ్రమల రక్షణ కోసం జరిగిన పోరాటాల్లో విశాఖ స్టీల్ పోరాటం అత్యున్నతమైంది. ఈ పోరాటంలో బి.జె.పి. మినహా అన్ని రాజకీయ పార్టీలను ఒకే వేదిక పైకి తెచ్చారు. బియంఎస్‌తో సహా అఖిల భారత ట్రేడ్ యూనియన్ నాయకులంతా వచ్చి విశాఖ స్టీల్ పోరాటానికి మద్దతునిచ్చారు. దేశంలోనే 550 రైతు సంఘాలతో ఏర్పడిన కిసాన్ సంయుక్త మోర్చా ఆలిండియా నాయకులు రాకేష్ తికాయత్, అశోక్ ధావలే, వడ్డే శోభనాద్రీశ్వర రావుతో సహా పాల్గొని విశాఖ బీచ్‌లో భారీ సభ నిర్వహించారు. విశాఖ స్టీల్ కార్మికులు జరిపిన మూడు సమ్మెలకు మద్దతుగా రాష్ట్ర వ్యాపితంగా రాస్తారోకోలు, బంద్‌లు జరిగాయి. 10 వేల మందితో 10 కి.మీ మానవహారం ఈ పోరాటంలో ఒక మైలురాయి. రాష్ట్ర వ్యాపితంగా అనేక సంస్థల నాయకులు, మహిళలు, విద్యార్థి, యువజనులతో సహా అన్ని రంగాల ప్రజలు ఈ ఉద్యమంలో మమేకమయ్యారు. ఇది ప్రజల ఉద్యమం. అందుకే బి.జె.పి. నాయకత్వం ఈ ప్రజా ఉద్యమాన్ని జీర్ణించుకోలేకపోతున్నది. నేడు దొడ్డి దారిలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను మూయించాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. దీనికి నిరసనగా ఏప్రిల్ 21న జరిగే 'విశాఖ స్టీల్ గర్జన'కు ప్రజలు మద్దతునివ్వాలని కోరుతున్నాము.

# బిజెపి ఎన్నికల మ్యానిఫెస్టో డొల్లతనం




బిజెపి ఎన్నికల మ్యానిఫెస్టో గత పది సంవత్సరాల పాలనా వైఫల్యాల గురించి మాట్లాడకపోగా, ఇన్నేళ్ళుగా దేశ ప్రజల ఐక్యతకు దండలో దారంలా నిలిచిన లౌకికతత్వాన్నే ప్రమాదంలో పడేసే విధంగా వుంది. బ్రిటీష్ పాలనా కాలం నాటి కంటే ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల లాంటి సమస్యలు అత్యంత తీవ్రమయ్యాయని అనేక నివేదికలు చెబుతున్నా కనీస చలనం మోడీకి, ఆయన పార్టీకి లేదని ఈ ప్రణాళిక రుజువు చేసింది. మోడీ నామ స్మరణతో, అందమైన ఆయన రంగురంగుల చిత్రాలతో, ఆకర్షణీయమైన డిజైనింగ్‌లతో, గంభీరమైన పదవిన్యాసాలతో 69 పేజీల బిజెపి ఎన్నికల ప్రణాళిక పేరు 'సంకల్ప పత్రం'. ఇది దేశాభివృద్ధి కోసం సంకల్పం కాదు, మత రాజ్య నిర్మాణానికి సంకల్పం లాగా వుంది. ఏప్రిల్ 14న సరిగ్గా మొదటి విడత పోలింగ్‌కు ఐదు రోజుల ముందు 24 రకాల మోడీ గ్యారంటీలతో హడావుడిగా విడుదల చేసింది. తమ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ వివాదాస్పద ఎజెండాలు పౌరసత్వ చట్ట సవరణ, ఒకే ఎన్నిక లాంటి వాటిని ఈ ప్రణాళికలో చేర్చడం వెనుక దేశ ప్రజల అభివృద్ధి కంటే మత రాజ్య నిర్మాణమే తమ ప్రాధాన్యత అని మరోసారి చాటుకున్నారు.గత పది సంవత్సరాల మోడీ పాలనలో 80 కోట్ల మందికి పైగా ఉచిత రేషన్, 50 కోట్ల మంది పౌరులకు బ్యాంకు అకౌంట్లు, ఆరు కోట్ల మంది తల్లులు, పిల్లలకు వ్యాక్సినేషన్, పది కోట్ల మంది మహిళలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్, 14 కోట్ల కుటుంబాలకు శుద్ధమైన కుళాయి నీరు, నాలుగు కోట్ల మందికి పక్కా ఇల్లు, 46 కోట్ల మంది యువతకు రుణాలు ఇవ్వడం, 11 కోట్ల మంది రైతులకు సంవత్సరానికి ఆరు వేల రూపాయలు సహాయం చేయడం లాంటి వాటి గురించి గొప్పగా చెప్పుకున్న ఈ ప్రణాళికలో, 2014 నాటి నల్లధనం వెలికితీత, ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు, ధరల నియంత్రణ, అవినీతి అరికట్టడం లాంటి కీలకమైన హామీల అమలు ఎలా జరిగిందో చెప్పలేకపోయారు.కరోనా సమయంలో 2020 ఏప్రిల్‌లో ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన (పిఎంజికెఎవై)' పథకం ద్వారా 80 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇవ్వడాన్ని చెప్పిన బిజెపి, కరోనా మహమ్మారి దుష్ఫలితాలు ఇంకా ప్రజలను పట్టి పీడిస్తున్న ఈ ఉచిత బియ్యం పథకాన్ని 2022 డిసెంబర్‌లో ఎందుకు నిలిపివేశారో చెప్పలేదు. ప్రజా పంపిణీ ద్వారా పేదలకు అందిస్తున్న ఆహార సరుకుల సబ్సిడీకి కోట్లు ఖర్చు చేశామంటున్న మోడీ ప్రభుత్వం, 2014-15 బడ్జెట్‌లో యుపిఎ ప్రభుత్వం 6.4 శాతం నిధులు ఆహార సబ్సిడీ కోసం కేటాయించగా, ఈ ప్రభుత్వం 2024-25 నాటికి 4.3 శాతానికి తగ్గించిన విషయాన్ని కావాలనే దాచింది. 125 దేశాల ప్రపంచ ఆకలి సూచికలో మన దేశం 2018లో 103వ స్థానం నుండి, 2023 నాటికి 111వ స్థానానికి దిగజారిన విషయంపై ఈ ప్రణాళిక మౌనం దాల్చింది. పది కోట్ల మంది మహిళలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్ అందించామని చెప్పుకున్న బిజెపి తన పాలనలో గ్యాస్ లబ్ధిదారుల్లో సుమారు కోటి మంది సంవత్సరంలో ఒక్క సిలిండర్ కూడా కొనలేదని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఇటీవల ప్రకటించడం పట్ల తేలు కుట్టిన దొంగల్లా ఉన్నారు. ప్రపంచమంతా పెట్రోల్ ధరలు, ఆహార సరుకుల ధరలు తగ్గుతున్నా మన దేశంలో 2014-2024 మధ్య గ్యాస్ రూ.410 నుండి రూ.1200 (మార్చి 8న వంద రూపాయలు తగ్గించారు), డీజిల్ 62 నుండి 93, పెట్రోల్ 72 నుండి 106, సన్‌ఫ్లవర్ ఆయిల్ 80 నుండి 160, పప్పుదినుసులు 75 నుండి 150కి పెరగడానికి కారణాలు ఏమిటో ఈ ప్రణాళికలో లేవు. మోడీ ఈ పది సంవత్సరాల్లో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌లపై వేసిన పన్నుల వల్ల అదనంగా రూ. 26.74 లక్షల కోట్లు, జిఎస్‌టి పేరుతో వివిధ రకాల సరుకులపై అదనంగా రూ. 31.25 లక్షల కోట్లు మొత్తం రూ. 58 లక్షల కోట్ల భారాలు ప్రజలపై వేశారు. ఆరు కోట్ల మంది తల్లులు, పిల్లలకు వ్యాక్సినేషన్ చేసి వారి ఆరోగ్యాన్ని కాపాడామని బిజెపి ప్రభుత్వం చెబుతుంటే, ఐదు సంవత్సరాల లోపు వున్న 36 శాతం మంది పిల్లలు పౌష్టికాహార లోపంతో వుండాల్సిన బరువు కంటే తక్కువగా వున్నారని, మహిళల్లో 15 నుండి 49 సంవత్సరాల లోపు వున్న మహిళల్లో రక్తహీనతతో బాధపడుతున్న వారు 2015-16లో 53 శాతం మంది వుండగా, 2020 నాటికి 57.2 శాతానికి పెరిగిన విషయాన్ని దాచారు. 2013-14 కేంద్ర బడ్జెట్‌లో వైద్యానికి 2.05 శాతం కేటాయిస్తే 2024-25లో కేవలం 1.9 శాతం నిధులు కేటాయించారు. ఇండోనేషియా మన కంటే పది రెట్లు వైద్యానికి ఖర్చు చేస్తుంది. అభివృద్ధి చెందుతున్న 50 దేశాలు వైద్యం కోసం చేస్తున్న ఖర్చులో మన దేశం స్థానం కింద నుండి పదోస్థానం.

రాముడి విగ్రహ ప్రతిష్ఠ చేసిన ఉత్తరప్రదేశ్‌లో 16 వేల ఉద్యోగాలకు 50 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడం ఈ దేశ నిరుద్యోగ తీవ్రతకు నిదర్శనం. 2014లో నిరుద్యోగ రేటు 2.1 వుండగా 2024 నాటికి 8.1 శాతానికి పెరిగింది. గత 43 సంవత్సరాల్లో నిరుద్యోగం ఇంత తీవ్ర స్థాయిలో పెరగడం ఇదే మొదటిసారి. 2023 అక్టోబర్ నాటికి నాలుగు కోట్ల 20 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. డిగ్రీ ఆపైన చదువుకున్న వారిలో 25 ఏళ్ళ లోపు 42.3 శాతం, 25-29 ఏళ్ళ లోపు 22.8 శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నారని 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా-2023' రిపోర్టు ప్రకటించింది. వ్యవసాయ సంక్షోభంతో గ్రామీణ నిరుద్యోగం భారీగా పెరిగింది. 2016-2023 మధ్య నాలుగు కోట్ల మంది ప్రజలు వ్యవసాయాన్ని వదిలి పట్టణాలకు, నగరాలకు వలసలు వచ్చారు. వ్యవసాయ రంగానికి కేటాయించే కేంద్ర బడ్జెట్ మోడీ పాలనలో క్రమంగా తగ్గి ఈ సంవత్సరానికి 2014తో పోలిస్తే 30 శాతం తగ్గింది. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల కోసం తెచ్చిన వ్యవసాయ నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేసిన చారిత్రాత్మకమైన ఆందోళనలో 752 మంది రైతులు మరణించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని లక్ష్యానికి అనుగుణంగా అమలు చేయడానికి సంవత్సరానికి రూ.2.72 లక్షల కోట్లు అవసరం కాగా, ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేవలం రూ.73,000 కోట్లు మాత్రమే కేటాయించి పేదల నోట్లో మట్టి కొడుతున్నారు. ఈ పది సంవత్సరాల్లో 1,74,000 మంది రైతులు ఆర్థిక ఇబ్బందులతో, పంట నష్టాలతో ఆత్మహత్యలు చేసుకున్నారు. ఐదు లక్షల కోట్లు కేటాయిస్తే దేశవ్యాప్తంగా చిన్న, సన్నకారు రైతుల బ్యాంకు రుణాలన్నీ మాఫీ చేయవచ్చు. అన్నదాతల రుణాలు మాఫీ చేయలేని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు మాత్రం రూ.30 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసింది.

మోడీ ఇచ్చిన 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' నినాదం కార్పొరేట్ కంపెనీలు, సంపన్నులను మాత్రం భారీగా వికసించేటట్లు చేసింది. 2014 నాటికి దేశంలో వందల కోట్ల సంపద వున్న సంపన్నులు 2014లో 56 మంది వుంటే, నేడు 169 మందికి పెరిగారు. అదానీ, అంబానీ లాంటి మోడీ ఆప్తమిత్రుల సంపదకు అంతు లేకుండా పోయింది. 2013లో అదానీ సంపద రూ. 25,792 కోట్ల నుండి 2022 నాటికి రూ. 7,48,800 కోట్లకు, అంబానీ సంపద 2014లో రూ. 1,54,742 కోట్ల నుండి 2022 నాటికి రూ. 7,54,620 కోట్లకు పెరిగింది. బిజెపి అధికారం చేపట్టే నాటికి దేశంలో పెరిగిన అవినీతితో యువత తీవ్ర నిరాశకు లోనయి వున్నారని మోడీ ఈ ప్రణాళికలో చెప్పుకున్నారు. ఆనాటి కాంగ్రెసు ప్రభుత్వ పాలనలో అవినీతి, కుంభకోణాలు వున్నాయన్నది నిజం. కాని ఈ పదేళ్ళలో జరిగిన బ్యాంకుల లూటీ, ప్రభుత్వ రంగ సంస్థలను చౌకగా అమ్మివేయడం, సహజ వనరులను కొల్లగొట్టడం, పెద్ద నోట్ల కుంభకోణం, తాజాగా ఎన్నికల బాండ్ల భారీ అవినీతి లాంటి వాటితో పోలిస్తే నాటి అవినీతి గీత చిన్నదిగా మారిపోతుంది. 2005-14 మధ్య బ్యాంకు కుంభకోణాల విలువ రూ. 34,993 కోట్లు కాగా, 2015-23 మధ్య 5.89 లక్షల కోట్లకు చేరింది. విజరుమాల్యా పది వేల కోట్లు, నీరవ్ మోడీ 11,400 కోట్లు, జతిన్ మెహతా ఏడు వేల కోట్లు, రిషీ కమలేష్ అగర్వాల్ 22,842 కోట్లు, కనీష్ గోల్డ్ 824 కోట్లు, గుజరాత్ లోని స్టెర్లింగ్ బయోటెక్ సంస్థ 8,100 కోట్లు, విక్రమ్ కొఠారీ 2,919 కోట్లు ఇలా చెబుతూ పోతే ఈ అక్రమార్కుల లిస్టు చాలా పెద్దదేవుంది.

రైతుల వ్యవసాయం, యువతకు ఉపాధి, ధరల నియంత్రణ, ఆర్థిక అసమానతలు తగ్గించడం, అవినీతిని అరికట్టడం, సహజ వనరుల పరిరక్షణ, ఈశాన్య రాష్ట్రాల్లో శాంతిభద్రతలు, నూరు జిల్లాల్లో పేదిరికాన్ని తొలగిస్తామనే బిజెపి హామీ అమలు గురించి, అందరికీ చదువు అందించే ప్రణాళిక లాంటి కీలక సమస్యలకు బిజెపి ఎన్నికల ప్రణాళికలో చోటు లేదు. అయోధ్యలో రామమందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు లాంటి వాటిని ఎన్నికల్లో వాడుకునే కుటిల ప్రయత్నాలు ఈ ఎన్నికల ప్రణాళికలో కనిపిస్తాయి. ఈ ఎన్నికల్లో బిజెపి ఓడిపోకపోతే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో అనేక మంది నిపుణులు రూపొందించిన భారత రాజ్యాంగం, అందులో భాగంగా ప్రజాస్వామ్య వ్యవస్థ తీవ్ర ప్రమాదంలో పడుతుంది. ప్రజాస్వామ్యంలో ఇవే చివరి ఎన్నికలు కాకూడదని, దేశంలో నియంతల పాలన రాకూడదని భావించే మేధావులు, ప్రజాతంత్రవాదులు, లౌకికవాదులు ఐక్యంగా బిజెపి ఎన్నికల ప్రణాళికలోని ప్రమాదాన్ని ప్రజలకు వివరించాలి. బిజెపిని, దాని మిత్రపక్షాలను ఓడించాలి.